ప్రజాశీస్సులే సీఎం జగన్‌కు విజయసోపానాలు



కేక్ కట్ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాసరాజు (వాసు)



ఉండిలో లబ్ధిదారులకు సంక్షేమ బ్రోచర్ అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్, పాతపాటి శ్రీనివాసరాజు

- డీసీసీబీ చైర్మన్ నర్సింహరాజు
- కళింగపేటలో 150వ రోజు సంబరాలు

ఉండి: తరిగిపోని ప్రజాశీస్సులే వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి విజయసోపాలనాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు 150 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఉండి కళింగపేటలో కేక్ కట్‌చేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గత రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని చెప్పారు. సంక్షేమ ఫలాలు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తున్నారని వివరించారు. ఎన్నికల అనంతరం ప్రజల ముందుకెళ్లాలంటే రాజకీయ నాయకులు భయపడేవారని, నేడా పరిస్థితి లేదని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజల ముందుకు వెళుతుంటే హారతులు పట్టి స్వాగతిస్తున్నారని, అందుకే తాను ఉండి నియోకవర్గంలో 150 రోజుల పాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించానని తెలిపారు. ప్రజల నుంచి పలు వినతులు అందాయని, గడపగడపకు కార్యక్రమం పూర్తికాగానే ప్రభుత్వం సంబంధిత సచివాలయానికి ఇచ్చే రూ.20 లక్షలతో పనులు పూర్తి చేశామని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం పథకాల ద్వారా రూ.2 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు లబ్ధిపొందారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని గెలిపించి వైఎస్ జగన్‌కు ప్రజలు కానుక ఇవ్వబోతున్నారని పీవీఎల్ చెప్పారు.

పేదల అభివృద్ధికి కృషి

అనంతరం ఉండి 3వ సచివాలయ పరిధిలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్న క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజుతో కలిసి గడగపడకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా పీవీఎల్, శ్రీనివాసరాజులు మాట్లాడుతూ రాజకీయాలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసేవేనని కొత్త నిర్వచనం ఇచ్చారని చెప్పారు. సంక్షేమ పాలన ద్వారా నిరుపేదల కుటుంబాల అభివృద్ధికి పాటుపడుతున్నారని వివరించారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి ఇంగ్లిషు మీడియంలో విద్యాబోధన అందిస్తున్నారని చెప్పారు. జగనన్న చేయూత పేరుతో మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా సహాయం అందిస్తున్నారన్నారు. ఎటువంటి అనారోగ్యమైనా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకునే అవకాశాన్ని కల్పించారని తెలిపారు. అర్హులకు స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకునేందుకు రుణాలు మంజూరు చేశారని చెప్పారు. సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష పేరుతో మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వివరించారు. ఏ కారణం చేతనైనా సంక్షేమ ఫలాలు నిలిచిపోతే, దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అధికారులే ఇంటికి వస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఎంత మంచి చేయాలో జగన్‌మోహన్‌రెడ్డికి తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదని, అందుకే ఎప్పటికీ జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని పీవీఎల్ వివరించారు. గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య, బెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్‌వర్మ, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ, మహంకాళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, కొత్రపాటి అనిత, పార్టీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, రణస్తుల మహంకాళి, జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ వీరమల్లు సత్యవతి, గిరడ రమణ, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున, బ్యాంక్ డైరెక్టర్ కరిమెరక శివనాగరాజు, బాతు జాన్సన్, బడుగు బాలాజీ, అంగర రాంబాబు, రాయి సతీష్, శేషాద్రి శ్రీను, గులిపల్లి ధనుంజయ, బొచ్చా అచ్చారావు, గుండు నాగేశ్వరరావు, ఎంపీటీసీ నిమ్మల కేశవకుమార్, సూరపరపు వెంకటాచార్యులు, గాంధీరాజు, పి.రామరాజు, గిరడ శ్రీను, అందుకూరి రాజు, కొమ్మన రాఘవ, సిరికి ఎర్రయ్య, మల్లువలస సత్యనారాయణ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ పేరిచర్ల సూర్యనారాయణరాజు, బొక్కా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



విద్యార్థి అనిల్‌ను అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: రాష్ట్రస్థాయి అండర్–19 బాస్కెట్‌బాల్ పోటీలకు భీమవరం విష్ణు స్కూల్ విద్యార్థి సీహెచ్ అనిల్ ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.సత్యమూర్తి బుధవారం విలేకర్లకు చెప్పారు. ఈనెల 18వ తేదిన ఏలూరులో నిర్వహించిన సెలక్షన్లలో అనిల్ అర్హత సాధించాడని, గురువారం నుంచి నూజివీడులో నిర్వహించే రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో అతను పాల్గొంటాడన్నారు.

భూముల రీసర్వేపై జేసీ ఆరా



ఉండిలో మాట్లాడుతున్న జేసీ రామ్‌సుందర్‌రెడ్డి

ఉండి: మండలంలోని భూముల రీసర్వే పనులపై బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్‌సుందర్‌రెడ్డి అధికారులను ఆరా తీశారు. తొలుత ఉండి, ఎన్నార్పీ అగ్రహారం గ్రామ సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరుపై కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. అధికారిక కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఉండి తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్‌వీఎస్ నాయుడుతో సమావేశం నిర్వహించారు. మండలంలోని రీసర్వే తీరుతెన్నులపై చర్చించారు.

మాజీ ఎంపీటీసీ జాన్సన్ మృతి



కొడెల్లి జాన్సన్ (ఫైల్)

పాలకోడేరు: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కోరుకొల్లు మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ క్రియాశీల కార్యకర్త కొడెల్లి జాన్సన్ (53) మృతి చెందారు. ఆయనకు తల్లి, భార్య హేమలత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కోరుకొల్లులో జాన్సన్ మృతదేహాన్ని ఏపీ అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన యోగీంద్ర కుమార్ (బాబు), ఉపసర్పంచ్ చేకూరి సీతా రామాంజనేయ రాజు (చంటి రాజు) తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ జాన్సన్ మృతి పార్టీకి తీరనిలోటన్నారు. పార్టీలో విధేయుడుగా కొనసాగుతూ ప్రజలకు కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించేవారని గుర్తుచేశారు. జాన్సన్ కుటుంబానికి అండగా ఉంటామని బాబు భరోసా ఇచ్చారు.

జగనన్న సురక్షను విజయవంతం చేయాలి



విస్సాకోడేరులో జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

పాలకోడేరు: జగనన్న సురక్ష కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని జేసీఎస్ మండల కన్వీనర్ పాలా రాధాకృష్ణ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమ సమావేశం బుధవారం విస్సాకోడేరు పెన్నాడ అగ్రహారం గ్రామ సచివాలయంలో నిర్వహించారు. గ్రామ సర్పంచులు బొల్ల శ్రీనివాస్, చిల్లా అనూష, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, ఎంపీటీసీలు ఆరేపల్లి పెద్ద వెంకటస్వామి, బొల్లం గాంధీ, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

పెన్నాడ అగ్రహారంలో ఎల్‌సీడీఎస్ సర్వే



పెన్నాడ అగ్రహారంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

పాలకోడేరు: వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్ సిబ్బంది మండలంలోని పెన్నాడ అగ్రహారం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే (ఎల్‌సీడీఎస్) నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చినమిల్లి రంగమ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్‌సీడీఎస్ ఈనెల 27 నుంచి జూలై 16 వరకు 21 రోజులు పాటు నిర్వహిస్తామన్నారు. ఇంటింటికి వెళ్లి కుష్టు సంబంధిత మచ్చలు ఉంటే డీపీఎంఓ లేదా వైద్యులకు తెలియజేస్తామని చెప్పారు. వ్యాధి నిర్ధారణ అయితే పీహెచ్‌సీ ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ బి.వనిత, ఏఎన్ఎం ఎం ధనలక్ష్మి, ఆశలు మార్తమ్మ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ



కాళ్లలో విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు

కాళ్ల: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో 75 విద్యార్థులకు జయభేరి చారిటబుల్ సొసైటీ తరుపున సుమారు రూ.45 వేలు విలువైన విద్యా సామగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయభేరి చారిటబుల్ సొసైటీ చైర్మన్ కొనిశెట్టి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏటా పుస్తకాలు, ఇతర సామగ్రిని అందిస్తామన్నారు. విద్యార్థులు మంచి పౌరులుగా తమ భవిష్యత్ జీవితాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ బందా విజయప్రసంగి, జి.ప్రభాకర్, గనిశెట్టి షణ్ముకేశ్వరరావు, గంటా బాలు, చిత్తజల్లు గిరి బాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీ దేవికి సారె సమర్పణ



లింగేశ్వరస్వామి ఆలయంలో సారెను తీసుకువచ్చిన మహిళలు

ఆకివీడు: ఆషాడ మాస విశిష్టతను తెలియజేస్తూ.. మహిళలు పెద్ద ఎత్తున పార్వతీ అమ్మవారికి ఆషాడ మాస సారెను బుధవారం సమర్పించారు. వివిధ రకాల స్వీట్లతో ఆలయం వద్ద నుంచి సాయిబాబా గుడి, ఎస్ టర్నింగ్, జాతీయ రహదారి మీదుగా తిరిగి ఆలయం వద్దకు ప్రదర్శన చేశారు. ఆలయంలో సారెతో ప్రదక్షిణ చేశారు. ఆలయంలోని అమ్మవారికి సారెను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. తొలుత అర్చకుడు గూడూరి సుబ్రహ్మణ్యం పార్వతీదేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆషాడమాసాన్ని శూన్యమాసంగా అందరూ గుర్తిస్తారని, మహావిష్ణువును ఈ మాసంలోనే అధికంగా కొలుస్తారన్నారు. గ్రామ దేవతల్ని కొలుస్తారని, తెలంగాణలో బోణాలు సమర్పిస్తారని, ఆంధ్రలో సారెలు ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి సమర్పిస్తారని చెప్పారు. తొలి ఏకాదశి ఈ నెలలోనే ప్రారంభమవుతుందని, హిందూవుల పండుగలు ప్రారంభమవుతాయని వివరించారు. ప్రకృతి కూడా చిగురిస్తుందని, తొలకరి జల్లులతో పాడి పంటలు కూడా వృద్ధి చెందుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు మంజూరు కోరుతూ వినతి

పాలకోడేరు: మండలంలోని పెన్నాడ రామాలయం ఎదురుగా ఉన్న పెద్దపుంత ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మించుకున్న వారిని వెంటనే ఖాళీ చేయాలని పంచాయతీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వారంతా తమకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి లక్ష్మికి విజ్ఞప్తి చేశారు. పంచాయతీ రహదారికి అడ్డం లేకుండా ఇళ్లు నిర్మించుకున్నామని, గతంలో ఇది శ్రీ వైష్ణవుల భూమని, దీనిని మహిళల బహిర్భూమికి ఇచ్చారని వివరించారు. ఇటీవల బహిరంగ మరుగు దొడ్లను కోర్టు ఆదేశాలతో కూల్చి వేశారని తెలిపారు. గత సర్పంచ్ ఇట్టా సురేష్ బాబు ఈ స్థలంలో ఇళ్లు వేసుకోమన్నారని గుర్తు చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బి.వెంకటరమణ, జి.వెంకాయమ్మ, ఎంఎన్ మల్లీశ్వరి, కె.నాగలక్ష్మి, ఎస్ అన్నపూర్ణ, అంగర శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఉండి కార్యవర్గం ఎంపిక

ఉండి: లయన్స్ క్లబ్ ఉండి నూతన కార్యవర్గాన్ని నియమించినట్టు ప్రస్తుత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టుముక్కల రాము, కలిదిండి సీతారామరాజు బుధవారం తెలిపారు. ఉండిలో నిర్వహించిన సమావేశంలో క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షురాలిగా వేగేశ్న అనంతలక్ష్మి(మహదేవపట్నం), కార్యదర్శిగా కన్నెగంటి రూత్‌కళ (ఎన్నార్పీ అగ్రహారం, కోశాధికారిగా సాగిరాజు సూర్యకుమారి (ఉండి), ఉపాధ్యక్షులుగా సత్తి బ్రహ్మారెడ్డి, గాదిరాజు రంగరాజు, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్‌గా సాగిరాజు సాంబశివరాజు, సర్వీస్ చైర్మన్‌గా ద్వారంపూడి నారాయణరెడ్డి, మెంబర్‌షిప్ చైర్మన్‌గా కూనపరాజు రామరాజు, అడ్మినిస్ట్రేటివ్ చైర్మన్‌గా రుద్రరాజు నరసరాజు, మార్కెటింగ్ చైర్మన్‌గా ముదునూరి శివరామరాజు ఎంపికైనట్టు చెప్పారు. నూతన కార్యవర్గం జూలై 1 నుంచి బాధ్యతలు చేపడతారని తెలిపారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ఉండి: డీపీఓ జీవీకే మలికార్జునరావు పెదపుల్లేరు,ఉండిలో గ్రామ పంచాయితీని బుధవారం పరిశీలించారు. ఉండి పంచాయితీ కార్యదర్శులతో సమావేశమైయ్యారు. సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఘనంగా జనార్దనుడి రథయాత్ర

ఉండి: స్థానిక జనార్దనస్వామి రథయాత్ర బుధవారం ఉండి ప్రధానవీధుల్లో ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. రథం లాగేందుకు భక్తులు పోటీపడ్డారు.

నీతి, నిజాయితీలకు మారుపేరు ముదునూరి

నరసాపురం రూరల్: ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజును విమర్శించే స్థాయి జనసేన పార్టీ బొమ్మిడి నాయకర్‌కు లేదని, రాజకీయాల్లో హుందాతనంతో గౌరవంగా మెలగాలని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు హితవు పలికారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ మెప్పుకోసం నాయకర్ తమ నాయకుడు ప్రసాదరాజుపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. పవన్ కల్యాణ్ రాష్ట్రం పైన, నాయకర్ నియోజకవర్గంపైనా ముందుగా అవగాహన పెంచుకోవాలని వారు హితవు పలికారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రసాదరాజు రూ.3,200 కోట్లు నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఇది చూసి ఓర్వలేక నాయకర్, ఆపార్టీ నాయకులు లేనిపోని పసలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. వారాహి యాత్ర సందర్భంగా కనీసం నాయకర్‌ను ఆవేదిక పైకి కూడా రానివ్వలేదని రానున్న ఎన్నికల్లో ఆయనకు నరసాపురం టిక్కెట్ వస్తుందో?లేదో? కూడా తెలియదని, ఇది గమనించుకును ఆయన ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చాగంటి సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్‌కెనడీ, కామన బాల సత్యనారాయణ (బుజ్జి), బర్రి జయరాజు, దొంగ మురళీకృష్ణ, అంద్రాజు చల్లారావు, బర్రి శంకర్, బర్రి జయరాజు, భూసారపు జయ, జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, బాపూజీ తదితరులు ఉన్నారు.

సీఎం జగన్‌కు అండగా ఉండాలి



పాలకొల్లులో పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, చిత్రంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: పేదలకు విద్య, వైద్యంతో పాటు సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం జగన్‌కి ప్రతీ మహిళ అండగా నిలవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. పాలకొల్లులో బుధవారం పలు అభివృద్ధి పనులను మంత్రి కారుమూరి ప్రారంభించారు. అనంతం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కారుమూరి మాట్లాడుతూ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుపై నిప్పులు చెరిగారు. అనంతరం ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, దళితులు, పేదల సంక్షేమం కోసం సీఎం జగన్ తపిస్తున్నారన్నారు. విద్య, వైద్యం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పాలకొల్లు సమీపంలో దగ్గులూరులో రూ.475కోట్లతో మెడికల్ కళాశాల పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పట్టణంలో రూ.60కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్సీ శ్రీనివాస్ వివరించారు. ముందుగా బ్రాడీపేట సమీపంలో రూ.70 లక్షలతో నిర్మించిన మునిసిపల్ అతిథి గృహాన్ని మంత్రి కారుమూరి ప్రారంభించారు. అలాగే రూ.1.09 కోట్లతో రామారావుపేటలో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద వాటర్ ఫౌంటేయన్‌ని మంత్రి కారుమూరి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, వైఎస్సార్ సీపీ చింతలపూడి పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డీటీడీసీ బాబు, చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, మండల కన్వీనర్ ఎం మైఖేల్ రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు పాల్గొన్నారు.

నేటి నుంచి పాలకొల్లు రైల్వే గేటు మూసివేత?

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు భీమవరం రోడ్డులో ఉన్న పాలకొల్లు రైల్వే గేటును నేటి నుంచి మూసివేస్తున్నట్లు సమాచారం. గత 8 ఏళ్ల క్రితం పూలపల్లి బైపాస్ రోడ్డు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించారు.